## కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరు



భైంసా :మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసా, మే 10: ప్రజలు కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరని వారిపై వ్యతిరేకత రావడంతో బీఆర్ఎస్‌కి ఆదరణ ఎక్కువైందని కొందరు భైంసా కేటీఆర్ రోడ్ షోలో ఉల్లిగడ్డలు, టమాటలు, రాళ్లతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలోనే పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చేయూతనిచ్చారన్నారు. సమావేశంలో ముథోల్ పార్లమెంట్ సమన్వయ కమిటీ సభ్యులు డా.పీ రమాదేవి, విలాస్ గాదేవార్, డా. కిరణ్ కొమ్రేవార్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై దాడి అన్యాయం

కుంటాల, మే, 10: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ భైంసా పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రచార రథంపై నుంచి కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తుండగా కొందరు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దశరథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓటేసిన ఉద్యోగులు

నిర్మల్ టౌన్, మే 10 : నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ ఓటుకు దరఖాస్తు చేసుకున్న వీరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటి వరకు 669 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

ఎదులాపురం, మే 10 : బంగారుగూడ ఆదర్శ కళాశాలలో ఇంటర్ 2024–25లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ 40, బైపీసీ 40, సీఈసీ 40, ఎంఈసీ 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు www.tsmodelschools.comలో లాగిన్ అయి ఈ నెల 25వ తేదీ లోగా అన్ని ధ్రువీకరణపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## ఎమ్మెల్యేకు వినతి

నిర్మల్ టౌన్, మే 10 : పట్టణంలోని దివ్యనగర్ అయ్యప్ప స్వామి ఆలయ ముందు భాగంలో 534 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని కాపాడాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శుక్రవారం నిర్మల్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆ ప్రభుత్వ స్థలంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు భూమేశ్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, ప్రధాన కార్యదర్శి లింగయ్య, బీజేపీ నాయకులు సంతోష్ , మౌర్య, రవి, శ్రీధర్ ఉన్నారు.

## బీజేపీని ఓడించాలి

ఎదులాపురం,మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకుడు వినోద్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. ప్రతి సంవత్సరం రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీసం ప్రజాస్వామ్యం , హక్కులు లేకుండా పోతాయన్నారు. సమావేశంలో పీఐఎంఎల్ –మాస్‌లైన్ నాయకుడు అజ్మీరా వినోద్, సాయికుమార్, సురేశ్, రేణుక, వనిత, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677



బోథ్ : ఆత్రం సక్కు గెలుపునకు ప్రచారం చేస్తున్న సురేంద్ యాదవ్



ఇచ్చోడ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎదులాపురం : ఆదిలాబాద్ రూరల్ మండలంలో..



గుడిహత్నూర్: కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నాయకులు

# గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

- ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలి
- ఖానాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్
- గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



ఎదులాపురం : కరపత్రం అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, నాయకులు



కడెం: అంబారిపేటలో మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

కడెం, మే 10: ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ కోరారు. శుక్రవారం అంబారిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 5 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. రైతులు పండించిన పంటలు కొనేందుకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు కేంద్రాల వద్ద సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని అన్నారు. దేవుళ్ల పేరు మీద బీజేపీ రాజకీయాలు చేస్తుంటే, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అలాగే మండలంలోని ధర్మాజిపేట, పాతమద్దిపడగ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెలుగూరి రాజేశ్వర్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లక్ష్మి, మల్లవ్వ, నాయకులు మల్లేశ్, లచ్చన్న, రాజేశ్వర్‌గౌడ్, పంజాల రామాగౌడ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌వి మోస పూరిత హామీలు

ఎదులాపురం, మే 10 : మోస పూరిత హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో నేడు తెలంగాణ ప్రజలు లేరని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్‌లో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోర ఆశన్న, సంతోష్, రాము, నర్సాగౌడ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

బోథ్, మే 10 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాయకుడు సురేందర్ యాదవ్ అన్నారు. మండలంలో గడపగడపకూ తిరిగి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, మైనార్టీ ప్రెసిడెంట్ రఫీ, వార్డు సభ్యులు రాకేశ్, వహీద్, రఫీ పాల్గొన్నారు.

### ఇచ్చోడలో..

ఇచ్చోడ, మే 10 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి , నాయకులు గాడ్గె సుభాష్, శిరీష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేటీఆర్‌పై దాడి చేయడం అప్రజాస్వామికం

ఎదులాపురం, మే 10 : కేటీఆర్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భైంసాలో జరిగిన రోడ్ షోలో కేటీఆర్‌పై కొంతమంది హనుమాన్ మాలధారుల ముసుగులో రాళ్లు, టమాట, ఉల్లిగడ్డలతో దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంతంతోలి గ్రామంలో జరిగిన ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను చిత్తుగా ఓడించి కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ ఎంపీపీ సేవ్వ జగదీశ్, నాయకులు మల్లేశ్, సంతోష్, కుమ్రరాజు, రాము పాల్గొన్నారు.



దస్తురాబాద్ : ఉపాధి హామీ కూలీలతో పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి

### గుడిహత్నూర్, సీతాగోందిలో..

గుడిహత్నూర్, మే 10 : గుడిహత్నూర్, సితాగోందిలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, నాయకులు సర్పే సోంబాయి, జాదవ్ రమేశ్, నారాయణ, బేర దేవన్న, సంతోష్‌గౌడ్, పాటిల్ రాందాస్, జాదవ్ భీంరావ్, పవార్ రవీందర్, మాధవ్ తెలంగె, కేంద్రే వెంకట్‌రావ్, ఖలీల్, భూమన్న, సదానంద్, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాశ్, ప్రశాంత్, అలీం, ఫడ్ దిలీప్, దోమకొండ సుధాకర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

ఉట్నూర్, మే 10 : తెలంగాణలోని మహిళలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, బీఆర్ఎస్ నాయకుడు రామగిరి వాసు అన్నారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాడిగె రాజ్‌కుమార్, సాకత్, లతీఫ్, దినేశ్, గౌస్, జావీద్, రాములు, సుమన్, చంద్రయ్య పాల్గొన్నారు.

### టీచర్స్‌కాలనీలో ..

ఎదులాపురం, మే 10 : పట్టణంలోని టీచర్స్‌కాలనీలో బీఆర్ఎస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వామన్, అరవింద్, తులసి, సురేఖ పాల్గొన్నారు.

### ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, మే 10: గంగాపూర్, హస్నాపూర్, దంతన్‌పల్లి, నాగాపూర్, మత్తడిగూడ గ్రామాల్లో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలీం, నాయకులు కాటం రమేశ్, దావుల రమేశ్, జాదవ్ అజయ్, వసంత్, న్యాను, సుభాష్, రామేశ్వర్, చాంద్‌పాషా, సిడాం సోనేరావ్, లచ్చన్న, మోతీలాల్, రజక్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### నార్నూర్ మండలంలో..

నార్నూర్, మే10 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును ఆశీర్వదించాలని సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్ కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌ఖాసీం, రాథోడ్ విష్ణు, రాథోడ్ రమేశ్, గోపాల్, రూప్‌దేవ్ పాల్గొన్నారు.

### బేల మండలంలో..

జైనథ్(బేల), మే 10 : బేల మండలంలోని చప్రాల, మాంగ్రుడ్, బాల్‌గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ అడానేశ్వర్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సతీశ్ పవార్, బీఆర్ఎస్ నాయకులు మంగేశ్, మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పొన్నారిలో..

తాంసి, మే 10 : పొన్నారి గ్రామంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖా రఘు కారు గుర్తుకు ఓటు వేయాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చంద్రన్న, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ రమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేశ్, మల్లయ్య, గంగన్న, భూమన్న, రాజేశ్వర్, నవీన్ పాల్గొన్నారు.

### భీంపూర్ మండలంలో..

భీంపూర్, మే 10 : నిపాని, కరంజి(టీ), అంతర్గాం, పిప్పల్‌కోటి గ్రామాల్లో రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు మార్సెట్టి అనిల్, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నిపాని మాజీ సర్పంచ్ కేమ ప్రమీల భర్త రాజన్న, నాయకులు ముకుంద సంతోష్, ఆపతి కిష్టు, రాంరెడ్డి, నితిన్ పాల్గొన్నారు.



దిలువార్‌పూర్: ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



కుంటాల: సూర్యపూర్‌లో..

### సాంగ్వి గ్రామంలో..

దిలువార్‌పూర్, మే10 : సాంగ్వి గ్రామంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి కేసీఆర్ హయాంలో అమలు చేసిన పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రయంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుంటాల మండలంలో..

కుంటాల, మే, 10: కుంటాల మండలం వెంకూర్, ఓలా, సూర్యపూర్, మెదన్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కలిసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెంటవార్ దశరథ్, మాజీ జడ్పీటీసీ గోకుల్, సూర్యపూర్, మాజీ సర్పంచ్ బక్కి భోజన్న, శివాజీ, జాగృతి మండలాధ్యక్షుడు లక్ష్మణ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ మహారాజ్, ఓలా నరేశ్, వంశీ, శేఖర్, రాజన్న, చౌహాన్ రాజు, గణేశ్ పాల్గొన్నారు.

### ఖానాపూర్‌లో..

ఖానాపూర్, మే 10: పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు, నాయకులు నారాయణరావు, ప్రదీప్, రాజన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రేవోజిపేటలో..

దస్తురాబాద్, మే 10: రేవోజిపేటలో పెంబి జడ్పీటీసీ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

### పెంబితండాలో..

పెంబి, మే 10: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి అన్నారు. పెంబితండా గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా గోవింద్, విలాస్, గాండ్ల శంకర్, రియాజ్ పాల్గొన్నారు.



నార్నూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాంసి: ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు



ఖానాపూర్‌లో..



జైనథ్: చప్రాలలో ..

## బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు



ఇంద్రవెల్లి: రోడ్ షో నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

ఇచ్చోడ(సిరికొండ), మే 10 : బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం సిరికొండలో ప్రచారం చేశారు. ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మండలాధ్యక్షుడు ఇమామ్, జడ్పీటీసీ చంద్రకళ, సర్పంచ్ రఘురాం, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్, కాంగ్రెస్ నాయకులు జాదవ్ నరేశ్, లక్ష్మణ్, ఇమామ్, మాధవ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, మే10 : దేశ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం అమరవీరుల స్తూపం నుంచి ర్యాలీ ప్రారంభించి మండలకేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశ ప్రజలను మోసం చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, నాగోరావ్ సోమోరే, మిర్జా యాకుబ్‌బేగ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాధవానంద సరస్వతి స్వామి

బాసర, మే 10 : బాసర సరస్వతీ అమ్మవారిని శుక్రవారం అక్షయ తృతీయను పురస్కరించుకొని మదనానంద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గోదావరి నదిలో తన శిష్యబృందంతో కలిపి స్నానమాచరించారు. ఆయన వెంట ఆలయ ఈవో విజయరామరావు, అర్చకులు, అధికారులు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ఖానాపూర్ రూరల్, మే 10: సూర్జాపూర్ గ్రామానికి చెందిన శేఖ్ చాంద్ పాషా అనే రైతు రోజులాగే శుక్రవారం ఉదయం జత ఎడ్లను మేతకు తీసుకెళ్లాడు. మార్గమధ్యంలో ఈదురుగాలులకు విద్యుత్ తీగలు పడ్డాయి. పడిపోయిన తీగలు ఎద్దుకు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఎద్దు విలువ రూ.50వేల వరకు ఉంటుందని నష్ట పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనంతరం ఏఈ యశ్వంత్, లైన్‌మెన్ అంకం నరేశ్ ఘటన స్థలానికి వచ్చారు. నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

దస్తురాబాద్, మే 10 : నకిలీ విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ ఏడీఏ సూజత వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం రేవోజిపేటలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. షాపులో స్టాక్‌బోర్డు, రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు

## బీజేపీ ప్రభుత్వం దేశానికి చేసింది ఏమి లేదు




బోథ్ : ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోథ్, మే 10 : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశానికి చేసింది ఏమి లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొర్ల రాజు యాదవ్, మహేందర్, షేక్, భోజన్న, అబుద్, ఉమేశ్, సురేందర్, రాము,అబ్బు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 10 : శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ సలీం, సుశీల్, కైసర్, మంజూర్ హైమద్, అమ్జద్‌ఖాన్ పాల్గొన్నారు.

## పోలింగ్‌కు ఏర్పాట్లు ముమ్మరం



కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న షామియానా

బోథ్, మే 10 : బోథ్ నియోజకవర్గంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా ఆధ్వర్యంలో పోలింగ్ విధుల కోసం వచ్చే అధికారులు, సిబ్బందికి ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలను 35 రూట్లుగా విభజించారు. వీటి పరిధిలో 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీవో, ఏపీవో, క్లర్కల్ సిబ్బంది సుమారుగా 1,560 మందిని ఇప్పటికే విధుల కోసం నియమించారు. మొత్తం 2 లక్షల 11 వేల 300 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## మరోసారి మోసపోవద్దు

నిర్మల్ టౌన్, మే 10 : కాంగ్రెస్ మాయ మాటలకు మరోమారు ప్రజలు మోస పోవద్దని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యాపార, వస్త్ర దుకాణాల వద్దకు వెళ్లి మహిళలు, వ్యాపారులు, ఉద్యోగులను పలకరించి గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

ఇంద్రవెల్లి, మే 10 : ఈ నెల 13వ తేదీన జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నగేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రధాన్‌గూడ, ఎస్టీగోండ్‌గూడ నుంచి పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఇంద్రవెల్లి ఎస్ఐ దుబ్బాక సునీల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేరడిగొండ, మే 10 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం వడూర్ గ్రామంలో నిర్వహించిన సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి హాజరయ్యారు. వేద పండితుడు శ్రావణ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు పాల శంకర్, రాములు, భూషణ్, అలూరి నవీన్, మోహన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ హయాంలో అభివృద్ధి శూన్యం



లింబా(బీ)లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

కుంటాల, మే 10 : బీజేపీ హయాంలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు విఠల్ రెడ్డి అన్నారు. మండలంలోని లింబా (కే), లింబా(బీ), మెదన్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఆత్మ చైర్మన్ అశోక్ రెడ్డి, బుచ్చన్న, భోజరాం పటేల్, మాజీ సర్పంచ్‌లు ఆనంద్ రావు పటేల్, రమణ గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వి ఉత్త హామీలే



ఉట్నూర్ : కరపత్రాలు ఇస్తున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

ఉట్నూర్, మే 10 : కాంగ్రెస్ పార్టీవి అమలు చేయలేని ఉత్త హామీలేనని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాంతినగర్‌తో పాటు పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, రాజేశ్వర్, శేఖర్, ఉపేందర్, ఆశన్న పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

జైనథ్, మే 10 : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్ విమర్శించారు. మండలంలోని తరోడ(బీ), హశింపూర్, పౌజ్‌పూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుంట వెంకట్ రెడ్డి, కాప్రి మాజీ సర్పంచ్ రవీందర్, బింగి వెంకన్న, కుంట సురేశ్ రెడ్డి పాల్గొన్నారు.

బోథ్, మే 10 : మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం



కుంటాల: మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, మే 10 : మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, బీజేపీ మండలాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు జీవీ రమణారావు, జక్కుల గజేందర్, తాటి శివ, వెంగల్‌రావు, బాజీరావ్, కళ్యాణి గజేందర్, పార్టీ జిల్లా బాధ్యులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.